సెట్టింగ్స్‌కు తగ్గేదెలే!

- వినాయక మండపాల ఖర్చుకు వెనకాడని నిర్వాహకులు
- విభిన్నంగా తీర్చిదిద్దేందుకే ప్రాధాన్యం
- భారీ సెట్టింగులకు ఏటా పెరుగుతున్న డిమాండ్
- పూజలతో పాటు డెకరేషన్‌పై దృష్టి





లైటింగ్స్, విభిన్న సెట్టింగ్‌లతో ప్రత్యేక ఆకర్షణగా వినాయక మండపాలు (ఫైల్)



చొప్పదండి: వినాయక ఉత్సవాలు సమీపిస్తున్నాయి. వాడవాడలా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు మంటపాలు రూపుదిద్దుకోనున్నాయి. దశాబ్దం క్రితం విగ్రహాలను నెలకొల్పి తాత్కాలికంగా రేకులషెడ్డు వేసేవారు. బల్లలపై ప్రతిమలను ఏర్పాటు చేసి పూజలు చేసేవారు. ఆపై తడక పందిళ్లు వేసి వినాయకుడిని కొలిచేవారు. ఇప్పుడు ట్రెండ్ మారింది. పూజలకు ఇచ్చే ప్రాధాన్యతతో పాటు పెళ్లి, ఫంక్షన్ లాగా నవరాత్రులకు భారీ సెట్టింగ్స్ వేయడం ఆనవాయితీగా మారింది. యూత్, వివిధ సంఘాల ఆధ్వర్యంలో భారీ సెట్టింగ్స్ వేసి విగ్రహాలను నెలకొల్పుతున్నారు.

ఖర్చుకు వెనుకాడటం లేదు..

పట్టణాలతో పాటు గ్రామాల్లో వినాయక మంటపాల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. పండుగ వస్తోందంటే వారం పది రోజుల ముందు నుండే మండపాలపై దృష్టి సారిస్తున్నారు. భారీ ఫంక్షన్‌లకు వేసే సెట్టింగ్ సామగ్రి అందుబాటులోకి రావడంతో నిర్వాహకులు ఖర్చుకు వెనుకాడటం లేదు. మండపాల ముందు వాటర్ ఫౌంటేన్, ఇతర వెరైటీలను ఏర్పాటు చేస్తు ఆకట్టుకుంటున్నారు.

పెరుగుతున్న గిరాకీ

మండపాలను ఏర్పాటు చేసేవారికి ఏటేటా డిమాండ్ పెరుగుతోంది. గణపతి నవరాత్రోత్సవాల సమయంలో ముహూర్తాలు ఉండకపోవడంతో ఫంక్షన్ హాల్స్, ఇతర చోట్ల డెకరేషన్ చేసే వారికి నవరాత్రి మండపాల ఏర్పాటు పనిలో పడ్డారు. ఫంక్షన్ హాల్‌లలో ఉపయోగించే షామియానాలు, బల్లలు, ఇతర డెకరేషన్ సామగ్రి గణపతి ఉత్సవాల్లో ఉపయోగపడుతున్నాయి. యువకులు, పెద్దలు నవరాత్రి పూజలు, డెకరేషన్, ఉత్సవాల్లో పాలు పంచుకుంటన్నారు.

కొత్తగా తీర్చిదిద్దుతాం



గణేశ్ ఉత్సవాలు వచ్చాయంటే వారం ముందు నుండే అలంకరణపై దృష్టి పెడుతాం. ఏటా మండపాలను కొత్తగా తీర్చిదిద్దుతాం. ఏడాదికోమారు వచ్చే నవరాత్రులపై యువతలోనూ ఆసక్తి ఉంది. భారీ మండపాల్లో క్రేన్‌ల సహాయంతో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నాం. ఏటా డిజైన్లు మార్చుతుంటాం.

– బద్దం శశిధర్ రెడ్డి, చొప్పదండి

అందరినీ కలుపుతుంది..



వినాయక చవితికి యువకులం అంతా ఒకచోట కలుస్తాం. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అందరికి సెట్టింగులపై ఆసక్తి పెరుగుతోంది. ప్రతి వాడలో భిన్నమైన అలంకరణతో మంటపాలు ఆకట్టుకుంటున్నాయి. వారం ముందు నుంచే ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభిస్తాం.

– తాదూరి శివక్రిష్ణ, చొప్పదండి

ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర: మండలంలోని బూరుగుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజక వర్గంలోని ఆరు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులతో బీసీ బంధు, గృహలక్ష్మి పథకం అమలు పై ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అమలు తీరుపై చర్చించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి

మండల సభలో ఎంపీపీ రేణుక

వీణవంక: అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేద్దామని ఎంపీపీ ముసిపట్ల రేణుక అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు ప్రగతి నివేదిక సభ్యులకు చదివి వినిపించారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని, త్వరగా మరమ్మతులు చేపట్టాలని కనపర్తి సర్పంచ్ పర్లపల్లి రమేశ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి కోరారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ అన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ తిర్మల్ రావు, వైస్ ఎంపీపీ లత, ఎంపీటీసీలు నల్ల మమత, జడల పద్మలత, చదువు స్వరూప. సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

లక్ష్మీపూర్‌లో పోషకాహార వారోత్సవం



అవగాహన కల్పిస్తున్న ఏసీడీపీవో సౌందర్య

రామడుగు: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఐసీడీఎస్ ఏసీడీపీవో సౌందర్య మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలని సూచించారు. వివిధ పోషకాహారాల గూర్చి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయప్రద, అంగన్‌వాడీ టీచర్ మోహనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ అంశాలను తరగతి గదుల్లో అమలు చేయాలి



హుజూరాబాద్: విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు శిక్షణలోని అంశాలను ఉపాధ్యాయులు తరగతి గదిలో పకడ్బందీగా అమలు చేయాలని కోర్సు కోఆర్డినేటర్ అనురాధ కోరారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులకు చదవడం, రాయడం అర్థవంతంగా జరిగినప్పుడే విజ్ఞాన శాస్త్ర అధ్యయనం సులభంగా అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో రిసోర్సు పర్సన్లు కెఎస్ అనంతచార్య, కె.అరుణ, ఆర్.గంగారాం, సీహెచ్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కష్టాలను ఎదుర్కొన్నప్పుడే జీవితంలో రాణిస్తారు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రవీందర్‌రావు

రామడుగు: కష్టాలను ఎదుర్కొనే ధైర్యం ఉన్నప్పుడే జీవితంలో రాణిస్తారని కిమ్స్ విద్యా సంస్థల చైర్మన్ పెర్యాల రవీందర్‌రావు అన్నారు. మండలంలోని వెదిర గ్రామం కిమ్స్ లా కాలేజీలో శనివారం విద్యార్థులు గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నేటి తరానికి న్యాయశాస్త్ర విజ్ఞానం ఎంతో అవసరముందని, లా చదివినవారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ సాకేత్‌రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్‌కుమార్, అధ్యాపకులు వెంకటస్వామి, కొంరయ్య, కిషన్‌చారి, వంశీ, కీర్తి, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి అండగా..



పత్రాలు అందిస్తున్న బాల్య మిత్రులు

మానకొండూర్: బాల్య మిత్రుడి కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. మండల కేంద్రంలోని జక్కం మధుబాబు ఇటీవల మృతిచెందాడు. 1995 పదో తరగతి తోటి విద్యార్థులు తమవంతుగా రూ.52 వేలు మృతుడి కూతురు పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. శనివారం మిత్రుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వడ్ల కొండ సంతోష్‌గౌడ్, తాండ్ర మధుకర్, హన్మాండ్ల శ్రీనివాస్, పూసాల శ్రీకాంత్, జడల రమేశ్, రాదారపు కుమారస్వామి, మోతె రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు అవాస్తవం

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కాట్రపల్లి గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగం, అవినీతి జరిగిందని వస్తున్న వార్తలు అవాస్తవమని సర్పంచ్ కాసగోని నిరోషా స్పష్టం చేశారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నిధుల దుర్వినియోగం జరిగిందంటూ ఎంపీటీసీ ఫిర్యాదు చేస్తే విచారణకు డివిజనల్ పంచాయతీ అధికారి రాగా ఫిర్యాదు చేసిన ఎంపీటీసీ గైర్హాజరుకు కారణం ఏంటని ప్రశ్నించారు. విచారణ అధికారికి పూర్తి వివరాలు తెలియజేశామన్నారు. పనిగట్టుకుని డివిజనల్ పంచాయతీ అధికారి సర్పంచ్‌కు అండగా ఉంటారంటూ తప్పుడు వార్తలు సృష్టించడం సబబు కాదన్నారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

సంక్షేమంలో తెలంగాణ ముందంజ

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు

గన్నేరువరం: అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ తెలంగాణ దేశంలో ముందంజలో ఉందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని గుండ్లపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు సుమారు 250 మంది ఎమ్మెల్యే సమక్షంలో శనివారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారని, కాంగ్రెస్ పార్టీ విధానం మూడు గంటల కరెంటు, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఆసరా పెన్షన్లు, సాగునీరు, నిరంతర విద్యుత్, రైతుబంధు, బీసీబంధు, దళిత బంధులతో రైతులు, పేదల బతుకుల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. అభివృద్ధి చేస్తోన్న బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా, మండల కోఆర్డినేటర్లు గూడెల్లి తిరుపతి, తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, నియోజకవర్గ కన్వీనర్ మహేందర్‌రెడ్డి, సర్పంచు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, ఏలేటి చంద్రారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు అనిల్, కోఆప్షన్ సభ్యుడు రఫీ, యువజన విభాగం యువజన విభాగం అధ్యక్షుడు సురేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని నిరసన



కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలుపుతున్న ముదిరాజ్‌లు

మానకొండూర్: అత్యధిక జనాభా ఉన్న ముదిరాజ్‌లకు బీఆర్‌ఎస్ ఒక్క ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడంపై మండల కేంద్రంలో శనివారం ముదిరాజ్ సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ముదిరాజ్‌లు పెద్ద ఎత్తున మానకొండూర్‌కు చేరుకుని తెలంగాణ తల్లీ విగ్రహానికి పూలమాలవేశారు. అనంతరం పల్లెమీద కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల సభ అధ్యక్షుడు నెల్లి శంకర్ ముదిరాజ్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ముదిరాజ్ బిడ్డలు ప్రాణాలు ఒదిలారని, అలాంటి ముదిరాజ్‌లకు ఒక్క ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడం దారుణమన్నారు. తప్పనిసరిగా టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పప్పు సమ్మయ్య, ఎంపీటీసీ రామాంజనేయులు, మాజీ సర్పంచ్ బైక రాజమౌళి, మాజీ ఎంపీటీసీలు నూనె తిరుపతి, కూన శంకర్, బాలెంకి మల్లేశం, ఉప సర్పంచ్ నెల్లి మురళి, గొల్ల శ్రీనివాస్, నాయకులు గట్టు శ్రీధర్, బోయిని వెంకటేశ్, బిలవేని రమేశ్, కీసరి సంపత్, కీసరి శంకర్, కీసరి రవి, పాలవేని రాజయ్య, కీసరి మల్లయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



ప్రచారం చేస్తున్న కవ్వంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఖాసీంపేట గ్రామంలో ఉపసర్పంచ్ బద్దం సంపత్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బొజ్జ తిరుపతి ఆధ్వర్యంలో శనివారం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. మాయమాటలతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని, అధికారం శాశ్వతం కాదని హెచ్చరించారు. టూరిస్ట్ వీసాపై మానకొండూర్‌కు వచ్చిన స్థానికేతరుడు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కాలం ముగిసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ. రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, రూ.ఐదువందలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని తెలిపారు. రైతులు, యువత, మహిళలు, పేదల సంక్షేమం కాంగ్రెస్‌తో సాధ్యమన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ యూత్ సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్, మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి, సర్పంచు చింతలపల్లి నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పర్తి పరిపూర్ణాచారి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంప మహేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లేశం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ర్యాలీ, ధర్నాలు చేస్తే చర్యలు



మాట్లాడుతున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

చిగురుమామిడి: రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అనుమతులు లేకుండా ర్యాలీ, ధర్నా, ఊరేగింపులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆయా రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులతో కలిసి శాంతిభద్రతలపై అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. సోషల్‌మీడియాలో ఉద్దేశపూర్వకంగా పార్టీ, వర్గాలను కించపరిచే విధంగా పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. చిగురుమామిడి ఎస్సై సామల రాజేశ్ మాట్లాడుతూ... దురుద్దేశంతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వారిని బైండోవర్ చేస్తామన్నారు. ఎన్నికల నేపథ్యంలో అమలు చేయబోయే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గూర్చి వివరించారు. సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు, రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత

వైఎస్సార్‌కు నివాళి



ఇల్లందకుంట: నివాళి అర్పిస్తున్న నాయకులు



హుజూరాబాద్: బోర్నపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత అని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సారంగపాణి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మహమ్మద్ సజ్జు, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఇమ్రాన్, మార్కెట్ మాజీ డైరెక్టర్ ఎండీ సలీం, సీనియర్ నాయకులు సంతోష్‌రెడ్డి, రవి, అయోధ్య గౌడ్, ఎగ్గని శ్రీనివాస్, చిట్యాల శంకర్, ప్రభుదాస్, పర్వేజ్, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంతో పాటు సిరిసేడు, గడ్డివానిపల్లి, శ్రీరాములపల్లి గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

హుజూరాబాద్: మున్సిపాలిటి పరిధిలోని బోర్నపల్లిలో శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ టీపీ హుజూరాబాద్ నియోజకవర్గ నాయకుడు సందమల్ల నరేశ్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు. కారక్రమంలో నాయకులు రణధీర్, రాజేశ్, అజయ్, పవన్, కార్తికేయ, నాగరాజు,కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: మండలంలోని మొగిలిపాలెంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంక్షేమ పాలన, అనేక పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. వైఎస్సార్ పథకాలతోనే కార్పొరేట్ వైద్యం పేదలకు అందుతోందని, ఉన్నత చదువులు పేద విద్యార్థులకు చేరువయ్యాయని, ఆపదలో ఆదుకునే అంబులెన్స్‌లు వచ్చాయని, రైతులకు ఉచిత కరెంటు అందుతోందని వివరించారు. పథకాలు నేటికి కొనసాగడానికి కారణం వైఎస్సార్ ముందు చూపే నని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎలకపల్లి సంపత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నబోయిన రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు జొన్న గడ్డల లింగయ్య, నాయకులు మల్లయ్య, జక్కుల కేశవులు, సూరం శ్రీనివాస్, నిరంజన్ రెడ్డి, మాడుగుల శ్రీనివాస్ రెడ్డి, రమేష్ కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, మొండయ్య, రవికుమార్ అమరేందర్ రెడ్డి మాడుగుల, కేశవరెడ్డి, పోచయ్య పాల్గొన్నారు.



తిమ్మాపూర్: మొగిలిపాలెంలో...

పోలింగ్ బూత్‌ల పరిశీలన

జమ్మికుంట: మండలంలోని సైదాబాద్, కోరపల్లి, వెంకటేశ్వరపల్లి, తనుగుల గ్రామాల్లో ఓటరు నమోదు కేంద్రాలను తహసీల్దార్ రజని శనివారం పరిశీలించారు. ఓటరు నమోదు, చిరునామా, తదితర మార్పులు చేర్పులు సక్రమంగా చేపట్టాలని బూత్‌లెవల్ అధికారులు, సిబ్బంది సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు తిరుపతి, సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండల కేంద్రం,భోగంపాడు, పాతర్లపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ రాణి సందర్శించి బూత్‌లెవల్ అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు.

శంకరపట్నం: ఓటరు నమోదులో భాగంగా శనివారం, ఆదివారం నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో అదనపు కలెక్టర్ కొత్తగట్టు పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. ఓటరు నమోదు సక్రమంగా చేపట్టాలని బీఎల్‌ఓలకు సూచించారు.

మానకొండూర్: మండల కేంద్రంలోని ఏడో పోలింగ్ బూత్‌ను తహసీల్దార్ రాజు పరిశీలించారు. ఓటరు పక్రియ సక్రమంగా బూత్ లెవల్ అధికారికి సూచించారు. వెంట ఆర్‌ఐ సత్యనారాయణ ఉన్నారు.

వీణవంక: 18సంవత్సరాలు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని హుజూరాబాద్ ఆర్డీవో రాజురెడ్డి కోరారు. మండల కేంద్రంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. వెంట తహసీల్దార్ తిర్మల్‌రావు, ఆర్‌ఐ రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● వెన్నంపల్లిలో అందరికీ దళితబంధు

సైదాపూర్: దళితబంధు ఎలబోతారంలో అందరికీ ఇస్తానని ఇప్పటికే కమిట్‌మెంట్ ఇచ్చాను. ఉమ్మడి వెన్నంపల్లిలో కూడా అందరికీ ఇస్తానని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ హామీ ఇచ్చారు. శనివారం మండలంలోని వెన్నంపల్లిలో పల్లె దవాఖాన, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ పద్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. యువకులకు క్రికెట్, వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ గోపాల్‌రావు, ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు వెంకటరెడ్డి, తిరుపతిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

● అమరులను స్మరించుకోవాలి

ఇల్లందకుంట: మండలంలోని వాగొడ్డు రామన్నపల్లిలో బీజేపీ నాయకులు శనివారం నాదేశం –నా మట్టి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి మట్టి సేకరించారు. పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన వీరులను స్మరించుకోవాలన్నారు. నాయకులు శ్రీనివాస్, రాజేందర్, పవన్‌రెడ్డి, రాంబాబు, రమేశ్, భద్రయ్య ఉన్నారు.

శంకరపట్నం: భూమిని తల్లిగా పూజించేది భారత దేశం ఒక్కటేనని బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగు అనిల్ అన్నారు. మండలంలోని మొలంగూర్‌లో బీజేపీ నాయకులు మట్టి సేకరించి వీరభద్రస్వామి దేవాలయంలో పూజలు చేశారు.

● సీబీఐతో విచారణ చేయాలి

గంగాధర: చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అవినీతి, అక్రమాలపై సీబీఐతో విచారణ చేయించాలని చొప్పదండి నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జీలు రవీందర్, శేఖర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అసెంబ్లీ అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

● ప్రత్యేక పూజలు

జమ్మికుంట: పట్టణంలోని శ్రీవిశ్వేశ్వరస్వామి దేవాలయం(బొమ్మలగుడి)లో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యాన్నదాన సేవా కార్యక్రమం నిర్వహణ కోసం ఆలయ ట్రస్టీలు, మహాలక్ష్మి ఐరన్ అండ్ హార్డ్‌వేర్ యాజమాని రామడుగు సునీత రవీందర్‌రావు సహకారంతో నిర్మిస్తున్న యాగశాల, అన్నప్రసాద భవన దర్వాజ ముహూర్తం శనివారం నిర్వహించారు. ఆలయ పూజారి మండల వేణుగోపాలశర్మ ప్రత్యేక పూజలు చేశారు. సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

● క్షీరాభిషేకం...

హుజూరాబాద్: పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అనుబంధ సంఘం ఐకేపీ వీవోఏలు శనివారం క్షీరాభిషేకం చేశారు. వీవోఏలకు వేతనం పెంచుతూ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. హుజూరాబాద్ బీఆర్‌టీయూ టౌన్ అధ్యక్షుడు సంపత్, శ్రీధర్, ఐకేపీ వీవోఏలు కవిత, సరిత, వనమాల రాధా, రజిత, సరిత, శ్రీలత, స్వప్న లక్ష్మాంబ పాల్గొన్నారు.

రామడుగు: రామడు గులోని శ్రీరామ మండల సమైఖ్య కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటానికి వీవోఏలు క్షీరాభిషేకం చేశారు.

పాఠశాల గోడలపై పార్టీ గుర్తులెందుకు?



మాట్లాడతున్న సొల్లు బాబు

హుజూరాబాద్: ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వ పాఠశాలల గోడలపై రాతలు రాయిస్తున్న పార్టీ నేతలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు ఆరోపించారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మాట్లాడారు. విద్యాబుద్ధులు నేర్చుకునే చోట అధికార పార్టీ గుర్తులు ఏంటని ప్రశ్నించారు. ఈవిషయంపై ఆర్డీవో, తహసీల్దార్, ప్రధానోపాధ్యాయులకు ఫిర్యాదు చేశారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్, మండల అధ్యక్షురాలు లావణ్య, టౌన్ మైనార్టీ సెల్ ఎండీ అప్సర్, పానిగంటి కిరణ్ రెడ్డి, అప్పాల రఘుపతి, నీరటి రవీందర్, ఐలయ్య, రాజమౌళి, ప్రభాకర్‌రెడ్డి, సాంబయ్య, తిరుపతి పాల్గొ